సీ|| కామరాజపు వంశ ఘన చరిత్రుండగు భక్త 'అనిల్ కుమార్' భాగ్య పరుడు
తల్లి సరోజిని తండ్రి బాపయ్యల పూజ ప్రసాదంబు పుణ్యుడితడు
తొలి ఎంఏ డిగ్రి తల్లిపొందెనునాడు ఆంధ్ర విద్యాలయ ఆడపడుచు
బ్రహ్మ సమాజపు బ్రాహ్మణోత్త కులంబు పరబ్రహ్మ సాయీశు పర్తిఁజేరె
ప్రియభాష పరుడు ప్రేమ పలుకులొల్కు సాధు స్వభావుండు శాంత పరుడు
నొప్పింపడెప్పుడు నొవ్వక నవ్వించు తగురీతి నిత్యము తనరునతడు
సత్యసాయి ప్రేమ సాధించె వృత్తిలో సాయితో తిరుగాడు సాధుతతుడు
ఆంగ్లపు భాషలో అనువదించుతు సాయి మదినుండు నిత్యము మాన్య పరుడు
సాయి మధుర పల్కు సర్వుల కందించు భాగ్యమిది యనెడి భక్తి పరుడు
ఆత్మ తత్త్వ పలుకులాతృతతో కోరు తపియుంచు నిత్యము తాపసితడు
ఈఊరు ఆఊరు యేఊరు వారైన పేరులూర్లతొ పల్కు ప్రియతుడితడు
ఉన్నాడు నాలోన ఉండువాడొక్కడు సాయిదేవుడనెడి సత్య పరుడు
ఏ రూపమిమ్మహి దరిశింప భక్తితో పరుగెత్తి సాయికై పరితపించు
ఏ పల్కులాశించి యారేడు భువనాలు నిత్యమెదురు చూచు సత్యమంచు
ఏ పాద పద్మముల్ ఇమ్ముగ శరణంచు తహతహలాడుదుర్ ధన్యమంచు
ఏ చూడ్కులొందగ యాజన్మ కడతేరు సాధకులాశింత్రు శాంతియంచు
ఆరూపమాపల్కు ఆపాదమాచూపు అందె సహజ రీతి పూర్ణమితడు

ఆ||వె|| 'ఏది లభ్యమయిన ఈడేరునంతయు సాయి సన్నిధియను సాధు జీవి'
భక్తి మార్గమందు పరగెడి మిత్రుండు సత్య సాయి ప్రేమ నిత్యముండు
అందుకొనుము తోటి ఆత్మీయుల మమత విజయ సారథిచ్చు వినయ నమతి